జీతాలు పెంచే వరకు సమ్మె చేస్తాం : అంగన్వాడీ సిబ్బంది

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : అంగన్‌వాడీలు సి.ఎం. జగన్‌మోహన్‌రెడ్డి మొండి వైఖరిని నిరసనగా, వేతనాలు పెంచేవరకు సమ్మె చేస్తామని హెచ్చరిస్తూ శనివారం జివియంసి గాంధీ విగ్రహం దీక్ష శిబిరం వద్ద భోగి మంటలు వేసి అందులో జివో నెం. 2 (ఎస్మాచట్టం) దగ్ధం చేసారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ విశాఖజిల్లా గౌరవ అధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల అవమానకరమైన పద్ధతుల్లో వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిన్న విజయవాడలో జరిగిన చర్చల్లో తీవ్ర నిరాశపర్చాయి. వేతనం పెంచమని ఖరాఖండిగా చెప్పి అదే సమయంలో ఉద్యోగాలు తీసేస్తామని ఇస్తున్న నోటీసులతో అంగన్‌వాడీ భయపడరు. ప్రభుత్వ ఉద్యోగులతో సరి సమానంగా మట్టి ఖర్చులు ఇస్తున్నామని చెప్పిన ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఎందుకు ఇవ్వదు?, ఐఆర్ ఎందుకు ఇవ్వదు? డిఎ, హెచ్‌ఆర్‌ఎ ఎందుకు ప్రకటించదు?. ప్రభుత్వం యొక్క ముఖ్యంగా ముఖ్యమంత్రి యొక్క నిరకుంశవైఖరి, నిర్లక్ష్యం, బెదిరింపులు మొదల్కెన అప్రజా స్వామిక చర్యల పట్ల సమాజం యావత్తు తీవ్ర నిరసనను తెలియజేస్తుంది. ఈ నేపధ్యంలో వేతనాలు పెంచేవరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరి స్తున్నాము. పండగ 3 రోజులు దీక్ష శిబిరంలోనే నిరసన వ్యక్తం చేస్తాం. 17వ తారీఖు నుండి నిరవధిక నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్య క్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్. వి.కుమార్, సిఐటియు నాయకులు వై.రాజు, జి.అప్పలరాజు, పి.వెంకటరెడ్డి, శివ, ఎఐటియుసి నాయకులు పడాల రమణ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎ.నూకరత్నం, ఎం.వెంకటలక్ష్మి, కృపా, విజయ, పద్మ, రాధ, ఈశ్వరమ్మ, నాగేశ్వరి, విజయలక్ష్మి, శ్యామల, రామలక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు.

భోగాపురంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : భోగాపురం గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వ హిస్తున్నట్లు సర్పంచ్ లాలం లక్ష్మీపైడికొండ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భోగి రోజు మహిళ కబాడీ, పురుషులు కోకో సంక్రాంతి రోజు చిల్డ్రన్ ఫన్నీ గేమ్స్, స్టిక్ రౌండ్ గేమ్, స్పెషల్ గేమ్స్, గ్లాస్ గేమ్, టగ్ ఆఫ్ వార్, వ్యాసరచన పోటీలు కనుమ రోజు ము గ్గులు పోటీలు , ట్రెడిషనల్ ఫ్యాషన్ షో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆటలు పోటీల ద్వారా మానసిక వికాసం, శరీర దారుఢ్యనికి ఉపయోగపడుతుందన్నారు. వివ రాలకు ఫోన్ నెంబర్ 9849929285, 8074714464 సంప్రదించాలన్నారు .

పోలీసు వ్యవస్థ నిర్లక్ష్యం కారణంగానే హత్య

విశాలాంధ్ర - పాయకరావుపేట : పోలీస్ వ్యవస్థ నిర్లక్ష్యం కారణంగానే పెదరామ భద్రపురంలో దళితుడు గంపల నూకరాజు హత్య జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆరోపించారు. పాయకరావుపేటలో గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని, గంజాయి, మద్యం సేవించిన మత్తులో నూకరాజు హత్య జరిగిందని విమర్శించారు. అంబేద్కర్ విగ్రహం వద్దకు చెప్పులతో వెళ్ళవద్దని చెప్పినందుకు ఇంట్లో భోజనం చేసేవారిని బయటికి లాక్కొచ్చి పథకం ప్రకారం కర్రలు, రాడ్లు తో కొట్టి హత్య చేశారని తెలిపారు. ఈ దాడిలో పలువురు గాయపడ్డారని తెలిపారు. నూకరాజు మృతితో కుటుంబం రోడ్డున పడిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో దళితులపై దాడులు పెరుగు తున్నాయని విమర్శించారు. హత్య జరిగి 40 గంటలు దాటిన పోలీసులు ఎవరిని అరెస్ట్ చేయలేదని విమర్శించారు. హత్య చేసిన వారిని అరెస్ట్ చేసి కఠిన శిక్షలు పడే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని, లేదంటే బాధితుల తరపున పోరాటం చేస్తామని వంగలపూడి అనిత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, చించలకు ప్రదీప్, గారా కృష్ణ ప్రసాద్, సింగంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.3 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - సాగర్ నగర్ : జీఎంసీ 8వ వార్డు పరిధిలోబీచ్ రోడ్ లో సాగర్ నగర్ ఆర్చ్ వద్ద శనివారం మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు మూడు కోట్లు వ్యయంతో 18 షాపులకు శంకుస్థాపన చేశారుఈ యొక్క షాపులకు ఈట్ స్ట్రీట్ వారే సాయంతో నిర్మించబడతాయని ఆయన అన్నారు సుమారు మూడు నాలుగు నెలల్లో పూర్తి చేస్తారని అన్నారు ఈ కార్యక్రమానికివార్డ్ కార్పొరేటర్ నోడగలఅప్పారావు .ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.అప్పారావు మాట్లాడుతూరాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ వైఎస్ఆర్ పార్టీ ఇదే ఘనవిజయం అన్నారుమళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పీఠం అధిరోహించాలని ఆయన అన్నారు ఆంధ్రప్రదేశ్ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో పాటు ప్రజా సంక్షేమానికి పెద్దపేట వేశారన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ మాజీ అధ్యక్షుడు. నోడగలరామ్మోహన మాట్లాడుతూ వార్డులోనే ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి పనులు వైయస్సార్ పార్టీచేసిందని అన్నారుఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు గుడ్ల పోల్ రెడ్డి. సాగర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామ వర్మ.ఉప్పులూరు గోపి.నోడగల రాంబాబు. చంటి. పిఆర్పి శ్రీనివాసరావు. అల్లాడ ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

ఎట్టికేలకు గోవాడ షుగర్స్‌లో విడుదలైన బకాయి పేమెంట్లు

విశాలాంధ్ర - చోడవరం : ఎట్టకేలకు గోవాడ సుగర్స్ లో కార్మికులకు, సభ్య రైతులకు బకాయి పేమెంట్లను ప్రభుత్వం గ్రాంట్ రూపంలో రూ.12కోట్ల 80 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు ఎం.డి. వి.సన్యాసి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఇందుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీను పట్టణంలో వైయస్సార్సీపి కార్యాలయంలో కలసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ చెరుకు రైతులకు బకాయిలు, కార్మికులకు రెండు నెలలు జీతాలు కలిపి 12 కోట్ల 80 లక్షలు చక్కెర కర్మాగారం ఎకౌంట్లో జమ అయ్యాయని పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. రెండు రోజుల బ్యాంక్ పండుగ సెలవుల అనంతరం రైతుల ఖాతాలో జమ అవుతాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యరావు, డిసిఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, ఎం.డి. సన్యాసి నాయుడు తో సహా కార్మిక సంఘం అధ్యక్షుడు కె.భాస్కరరావు, కేన్ ఇన్స్పెక్టర్లు నాగేశ్వర రావు దొర, స్వయం భూ విఘ్నేశ్వర ఆలయం ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల సతీష్, శివాలయం కమిటీ చైర్మన్ గూనూరు వెంకట సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పశుదాణా విక్రయ కేంద్రాలు తనిఖీ

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగులలో గల మన గ్రోమోర్ పశు దాణా విక్రయ కేంద్రాన్ని, ఎల్. పొన్నవోలులో గల జంగం ఆనందరావు కు చెందిన పశు దాణా విక్రయ కేంద్రాన్ని మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.చిట్టినాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దాణా బస్తాల నాణ్యతను పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ పశు దాణా చట్టం 2020 ప్రకారం ప్రభుత్వం వారి ఆదేశాలు మేరకు 2023-24 సంవత్స రానికి సంబంధించిన 4వ త్రైమాసికంనకు షాపులో అమ్మకానికి సిద్ధంగా ఉన్న దాణా బస్తాల నుంచి నమూనాలు సేకరించి బస్తాలపై ఉన్న మోతాదు ప్రకారం పోషక విలువలు పశు దాణాలో ఉన్నది లేనిది తెలుసుకోవటానికి విశాఖపట్నం ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు.

15న విశాఖకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రాక

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 15న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ విశాఖపట్నం రానుందని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రమేష్ బిధూరి ఛైర్మన్ గా వ్యవహరించ నున్న ఈ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తరఫున 21 మంది లోక్ సభ నుంచి, 10 మంది రాజ్యసభకు చెందిన సభ్యులు మొత్తం 31 మంది హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. 16, 17వ తేదీల్లో పెట్రోలియం నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, ఇంజినీరింగ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులతో కమిటీ సభ్యులు సమావేశమై సంబంధిత అంశాలపై సమీక్షించనున్నట్లు వెల్లడించారు. సంబంధిత ఏర్పాట్లు చేయవలసిందిగా ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఈ మేరకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు.

జన్మదినం పర్వదినాన వస్తువులు వితరణ

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో ఆనందపురం గ్రామ సర్పంచ్ చందక లక్ష్మి, కుమారుడు వైఎస్ ఆర్సిపి నాయకులు చందక బాబి జన్మదిన సందర్భంగా పంచాయతీలో నృత్య ప్రదర్శ నలతో పాటు కోలాటం బృందానికి 20 వేలు విలువగల వస్తువులు సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చందక సూరిబాబు, సచివాలయం కన్వీనర్ షి నగం రామారావు, మండల యూత్ ప్రెసిడెంట్ స్వామి, శంకర్ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ కుమారి కళ్యాణ మండపంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా పశ్చిమ నియోజకవర్గం సమ న్వయ కర్త ఏపి.ఎం.ఎస్.ఎమ్. ఈ.డిసి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ పశ్చిమ నియోజకవర్గంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా 91, 92 వార్డులలో పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో 91 వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు, కంపర కోటీశ్వరరావు, నీలాపు శ్రీనివాస్ రెడ్డి, కడితి రాజు, జివి రమణ, బలిరెడ్డి శ్రీను, తాతారావు, గొడ్డు నాగరాజు, జగదీష్, మనోహర్, సురేష్, బాలు, కోనేటి శ్రీను వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, ఆర్పీలు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు పాల్గొన్నారు.

75వ వార్డులో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర - పెదగంట్యాడ : ఈ రోజు విశాఖ పార్లమెంటరీ నియోజక వర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యములో నెల్లి ముక్కు గ్రామములో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమములో పాల్గొన్న తెలుగు దేశం పార్టీ నాయకులు ప్రజలకు 2024 లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేసే పలు సంక్షేమ కార్యక్రమాల గురించి అనగా మహిళలకు ఇచ్చే ఆర్థిక సాయం గురుంచి, ఉచిత గాస్ సిలిండర్ల గురించి,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం గురుంచి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 75వ వార్డు అధ్యక్షుడు నమ్మి అప్పారావు జిల్లా నాయకులు పెద్దాడ సోము నాయుడు, గోక్యాడ ముత్యాలు,ములకలపల్లి పెంటయ్య, అండి బోయిన రాము నాయుడు, మొల్లి రమణ, బస అప్పల రెడ్డి,మొల్లి అప్పల నాయుడు,మొల్లి రమణ, పెదపూడి అప్పల స్వామి సూరి బాబు,కాకినాడ అప్పల రాజు, దొమ్మేటి సోము నాయుడు, పులి సురేశ్ రెడ్డి, పులి శ్రీరామ రెడ్డి,పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

చిరో ప్రాక్టిక్ థెరపీ ద్వారా ఆరోగ్య పరిరక్షణ

విశాలాంధ్ర - మల్కాపురం : ఎటువంటి మందులను వాడకుండా చిరో ప్రాక్టిక్ థెరపీ ద్వారా నరాలను బలోపేతం చేయ డమే ఆధునిక పద్ధతి అని ప్రముఖ బెల్జియం డాక్టర్ టామ్ అన్నారు. స్థానిక మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహిస్తున్న లిఆరోగ్యం లో వస్తున్న మార్పులు- చిరో ప్రాక్టిక్ థెరపీ ద్వారా ఆరోగ్య పరిరక్షణ థెరపీలి అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ- చేతిని ఉపయోగిస్తూ వెన్నుముకకు చికిత్స చేయడమే చిరో ప్రాక్టిక్ థెరపీ అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ థెరపీకి మంచి ఆదరణ లభిస్తోందని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో మొబైల్ ఫోను ఎక్కువగా ఉపయోగించడం వల్ల, వాహనాన్ని నడుపుతూ సెల్ ఫోనులో మాట్లా డుతూ ఉండడం వల్ల, నిటారుగా కూర్చోకపోవడం వల్ల, విపరీతమైన పని ఒత్తిడి వల్ల నరాలు, కండరాల సమస్యలు వస్తున్నాయని, వీటివల్ల ఎంతో నొప్పిని, బాధను ప్రజలు అనుభవిస్తున్నారని, వీటిని పారద్రోలడానికి చిరో ప్రాక్టిక్ థెరపీని అమలు చేయాలని అన్నారు. సమావేశంలో చిరో ప్రాక్టిక్ థెరపీ గురించి జర్మనీకి చెందిన కైసర్ మరియు పారిస్ బీ ఆస్ట్రియా కు చెందిన సఫీరా మరియు స్పెయిన్‌కి చెందిన డాక్టర్ సారా ప్రసంగించారు. సమావేశంలో ఫాదర్ శరత్, ఫాదర్ కళ్యాణ్, సెయింట్ ఆన్స్ నార్తరన్ ప్రావెన్షియల్ సుపీరియర్ సిస్టర్ శాంద్రిన, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ్ కుమారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సదస్సులో చిరో ప్రాక్టిక్ థెరపీపై అధ్యాపకులు, విద్యార్థినులు చర్చించారు. ఈ సందర్భంగా విదేశీ బృందాన్ని సెయింట్ ఆన్స్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక అంశాలు విదేశీయులను, ఆహుతులను ఎంతో అలరించాయి.

ఆసుపత్రిలో కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి

ఏఐటియుసి జిల్లా కన్వీనర్ వై.ఎన్ భద్రం డిమాండ్

విశాలాంధ్ర - కే కోటపాడు : స్థానిక వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు నెలలుగా బకాయి పడ్డ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు వై.ఎన్. భద్రం డిమాండ్ చేశారు. శనివారం ఆసుపత్రి ఆవరణలో షేక్ మీరా సాహెబ్ అధ్యక్షతన ఏఐటియూసి కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వై ఎన్ భద్రం మాట్లాడుతూ రెండు నెలలుగా జీతాలు లేకుంటే కార్మికులు పండుగ ఎలా చేసుకుంటారని ఆయన ప్రశ్నించారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన విధంగా కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, 549 జీవో ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల యూని ఫారంతో పాటు ఆరు నెలలకు ఒకసారి కార్మికులకుఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను ఆప్కాస్ కార్పొరేషన్లో చేర్చాలని డిమాండ్ చేశారు. మండల సిపిఐ సీనియర్ నాయకులు వేచలపు కాసుబాబు మాట్లాడుతూ ఆసుపత్రి కార్మికుల సమస్యలపై నిరంతరం ఏఐటీయూసీ పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం దేవుడు బాబు, జనార్ధన్, కుసుమ, రేవతి, శానిటేషన్ వర్కర్లు అరుణకుమారి, ఈశ్వరమ్మ, నాగరత్నం, సత్యవతి. సెక్యూరిటీ సిబ్బంది ఎం నాగేష్, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు అనంతరం డాక్టర్ సునీల్‌కు వినతి పత్రం అందజేశారు.

ఇన్నాళ్ల రాజకీయ జీవితంలో ఎవరికి అన్యాయం చేయలేదు : ముత్తంశెట్టి

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు సంక్రాంతి కానుకలు అందజేశారు. ముందుగా ఆయన సింహాద్రి అప్పన్న ను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అమలు చేయాలని పదకాలను ముఖ్యమంత్రి జగన్ అమలు చేశారని అన్నారు. ఇటీవల విజినిగిరిపాలెం గడప గడపకు కార్యక్రమంలో మపై వచ్చిన ఆరోపణలు నిజం కాదని అన్నారు. నా ఇన్నాళ్ల రాజకీయ జీవితంలో ఎవరికి అన్యాయం చేయలేదని, ఏ వక్కరి వద్ద పైసా కూడా తీసుకోలేదని అన్నారు. నేను ఎక్కడైనా పైసా తీసుకున్నట్లు నిరూపిస్తే నేను రాజీనామాకు సిద్ధం అన్నారు.కొందరిలా పగలు ఒక రాజకీయం, రాత్రి పూట ఒక రాజకీయం చేయటం మాకు రాదన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అర్పిలకు, వాలంటీర్ లకు, కార్యకర్తలకు, అభిమానులకు సంక్రాంతి కానుకలు అందజేశారు.

శంకర్ ఫౌండేషన్‌లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - పెందుర్తి : నాయుడుతోటలో గల ప్రముఖ కమ్యూనిటీ ఐ కేర్ సర్వీస్ హాస్పిటల్శంకర్ ఫౌండేషన్ యాజమాన్యం ఉద్యోగులు సిబ్బంది శనివారం సంక్రాంతి సంబరాలను ఎంతో ఉత్సాహంతో విశాలమైన పచ్చటి క్యాం పస్‌లో జరుపుకున్నారు. గత వారం రోజులుగా ఉద్యోగులకు క్రికెట్, బాడ్మింటన్, కబాడీ, తగ్గఫ్ వార్, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ఆత్మకూరి కృష్ణకుమార్, కే.రాధాకృష్ణన్ సీనియర్ డాక్టర్లు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్, కే రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్, డాక్టర్ టి.రవీంద్ర, డాక్టర్ నాశ్రీన్, డాక్టర్ శిరీష, డాక్టర్ కృష్ణ, కే.బంగారురాజు, డిజిఎం (పీఆర్), కే వేణుగోపాల్, కనకరాజు డాక్టర్లు, అధిక సంఖ్యలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొని సంక్రాంతి వేడుకలను తిలకించారు. ఈ సందర్భంగా కే రాధాకృష్ణన్ మాట్లాడుతూ అంధత్వ నివారణలో సమాజానికి శంకర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను వివరించారు. ఆసుపత్రి విస్తరణలో భాగముగా సంక్రాంతి తరువాత పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, రెండు అత్యాధునిక అల్ట్రా మోడరన్ ఆపరేషన్ థియేటర్స్‌ను, ఇతర కంటి వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకొని వస్తున్నామని తెలిపారు.

గంజాయి రవాణాపై పెదబయలు పోలీసులు ఉక్కుపాదం

విశాలాంధ్ర -పెదబయలు : గురువారం స్థానిక పోలీస్ సిబ్బంది చేసిన రైడింగ్ లో సుమారు 25 లక్షలు విలువ గల 830 కేజీలు గంజాయితో పాటు ఏడుగురు వ్యక్తులను అదుపులో తీసుకున్నారు స్థానిక సిఐ రమేష్ ఎస్సై పులి మనోజ్ కుమార్ అందించిన వివరాల మేరకు రాత్రి పెదబయలు పోలీస్ స్టేషన్ స్టాఫ్ చేసిన రైడింగ్ లో పాత రూడకోట జంక్షన్ వద్ద ఒక బొలెరోలో ఆరు లక్షలు విలువచేసే 200 కేజీల గంజాయి తో పాటు ఇద్దరు బీహార్ వ్యక్తులను ఒక మల్కానిగిరి ఒరిస్సా వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని. అదేవిధంగా వేరొక గంజాయి ముఠా అయినా ఒరిస్సా రాష్ట్రం జైపూర్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు మరియు ముంచంగిపుట్టు మండలం బాబుసాల పంచాయతీ కాంద్రంగివలస గ్రామానికి చెందిన మఠం రాజేంద్రప్రసాద్ అను నలుగురు వ్యక్తులను రెండు బైకులతో పాటుగా ఒక కారులో మొత్తం 18,90,000 విలువ చేసే 630 కేజీల గంజాయితో పాటుగా పట్టుకోవడం జరిగిందని శుక్రవారం వారిని రిమాండ్ నిమిత్తం పోలీస్ స్టేషన్ నుంచి కోర్టుకు తరలించడం అయినదని తెలిపారు ఈ రైడింగ్‌లో జి.మాడుగుల సిఐ రమేష్ పెదబయలు ఎస్ఐ మనోజ్ కుమార్ పెదబయలు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పాత్రికేయుల సేవలు ప్రశంసనీయం

తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర - చింతపల్లి : పాత్రికేయుల సేవలు ప్రశంసనీయమని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. సంక్రాంతి పర్వదినం ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నింపాలని కోరుకుంటూ తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి స్థానిక పాత్రికే యులకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు చేత స్వీట్ బాక్స్ లు పంపించారు. ఈ సందర్భంగా ఆ స్వీట్ బాక్స్ లను ఆ పార్టీ సీనియర్ నాయకుడు పెద్దిరెడ్ల బేతాళుడు, అరకు పార్లమెంటు బిసి సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, గోసరెడ్డి సోమేశ్వరరావు, బేతా నాగు, మంగ్లు, అప్పారావు తదితరుల నాయకుల సమక్షంలో పాత్రికేయులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలు వెలికితీతలో అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు సంధానకర్తలుగా వ్యవహరిస్తున్న పాత్రికేయులకు సంక్రాంతి పర్వదినాన తమ పార్టీ తరఫున స్వీట్ బాక్స్ అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

అంగన్వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర - అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ లకు అల్లూరి సీతారామరాజు జిల్లా యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి పుడిగి దేముడు, సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కనీసం వేతనం 26 వేలు ఇవ్వాలని మనం అడగడం లేదని కేంద్ర ప్రభుత్వం చెప్పిందని ఆయన అన్నారు. గ్రాట్యుటి ఇవ్వాలని దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఇది కాకుండా జగన్మోహన్ రెడ్డి ప్రతి పక్షంలో ఉన్నపుడు పాదయాత్ర చేస్తు నేను అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా వేతనాలు ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. రెండు దఫాలు చర్చలు జరిపిన విఫలం కావటం తో సమ్మె కొనసాగుంది . ఈకార్యక్రమంలో మండల సీపీఎస్ కమిటీ కన్వీనర్ గార నారాయణ రావు జిల్లా కౌన్సిలర్ జమిని సత్యనారాయణ మండల కార్యదర్శి సొమెలి గంగరాజు, అలాగే అంగన్వాడీ యూనియన్ నాయకులు పి మంజుల కమిడి లక్ష్మీ కొర్రా లక్ష్మి సాగర సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి : రాంబిల్లి మండలం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం నాడు 33వ రోజు అంగన్వాడీల ఆందోళన కొనసాగింది. జీవో 2 ఎస్మా ప్రతులను భోగిమంటలో వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న న్యాయ పోరాటానికి అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు వస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మొండిగా వ్యవహరించి పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం పెంచకపోవడం అన్యాయం అన్నారు. ఇప్పటికే ఆరుదఫాలుగా రాష్ట్ర ప్రభుత్వంతో రాష్ట్ర నాయకులు చర్చలు జరిపినా కనీస వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. తెలంగాణ కన్నా అదనంగా జీతాలు పెంచుతామని మాటిచ్చిన ముఖ్యమంత్రి, అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి పట్టుదల మానుకొని కనీస వేతనం పెంచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ పోరాటం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు సుజాత, నూకరత్నం, సావిత్రి, లక్ష్మీ, సంతోషి, అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

ప్రధానితో ముఖాముఖి సభకు చురుగ్గా ఏర్పాటు

విశాలాంధ్ర - అరకులోయ : సోమ వారం అరకులోయ మండలం కొత్త భల్లుగుడ పంచాయితీ కేంద్రం లో ప్రధానితో పివిటిజి గిరిజనులతో వర్చువల్ విధానంలో ముఖా ముఖి సంభాషించడానికి అవసరమైన సభ ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పి. యం. జన్ మన్ పథకాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. దేశంలోని ఆరు జిల్లాల పివిటిజి లతో మాట్లాడతారు. ఆంధ్రప్రదేశ్లోని అల్లూరి సీతా రామరాజు జిల్లా అరకులోయ మండలం కొత్త భల్లు గుడ గ్రామం ఆదివాసీ గిరిజనులతో ప్రధానమంత్రి ముచ్చ టించనున్నారు.ఈ కార్యక్రమంలో మరో 96 జిల్లాలు కూడా పాల్గొంటున్నాయి. భారత ప్రధాని ఆరు జిల్లాల ఆదివాసీలతో మాత్రమే సంభాషిస్తారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఆదివాసి గిరిజనులతో మాట్లాడి ప్రధానమంత్రి తెలుసుకుంటారు. సభా ప్రాంగణంలో పీఎం ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ కార్డులు నమోదు, పీఎం ఉజ్వల్ ఉచిత గ్యాస్, ఆధార్ కార్డుల నమోదు, జల్ జీవన్ మిషన్లో ఇంటింటికి కుళాయిలు, పివిటిజి గ్రామాలలో రహదారులు నిర్మాణం తదితర అంశాలపై ప్రధానమంత్రి పివిటిజి గిరిజనులతో మాట్లాడి తెలుసుకుంటారు. ఈ మేరకు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఏర్పాట్లను స్వయంగా పర్య వేక్షిస్తున్నారు. అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు.

1066వ రోజుకు విశాఖ ఉక్కు దీక్షలు

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : రిలే నిరాహారదీక్షలు లో పాల్గొన్న ఎస్. ఎం. ఎస్ -2, కార్మికులు వారినీ ఉద్దేశించి మాట్లా డుతున్న పోరాట కమిటీ సభ్యులు ఉక్కు గుర్తింపు యూనియన్ నాయకులు వరసాల శ్రీనివాసరావు, తెలుగు ప్రజల ఆకాంక్షను దెబ్బ తీయడమే కేంద్ర బిజెపి ధ్యేయం, తెలుగు రాష్ట్రాల్లో ప్రజలంతా సంక్రాంతి సంబరాలు చేసు కుంటుంటే ఉక్కు కార్మికులు గత 1066 రోజులుగా నిద్రలేని రాత్రులు గడుపుతూ ఆందోళనలో ఉన్నారని దీనికి కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనే అన్నారు. లాభాల్లో నడుస్తున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను నష్టాల వైపుకు నెట్టి మూసివేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం చర్యలను తెలుగు ప్రజలు బిజెపి పాలకుల వివక్షతను ఖండించాలి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి అంధకారంగా మారింది. ప్రత్యేక హోదా, ప్రత్యేక రైల్వే జోన్, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, నిలుపుదల, కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం, వెనుకబడ్డ జిల్లాలకు ప్రత్యేక నిధులు సాధనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని రాష్ట్రంలోని అన్నిరాజకీయ పార్టీలు పూర్తిగా విఫలం అయ్యాయి అన్నారు. విశాఖ ఉక్కుకు గనులుకేటాయించాలని, 100%నూరు శాతం స్ట్రాటజిక్ సేల్ అమ్మకాలు ఆపాలని, నష్టదాయకమైన జిందాల్ ఎంఓయును రద్దు చేయాలని, విభాగల వారిగా ప్రైవేటీకరణ చేసే ప్రక్రియను తక్షణం ఆపాలని, రిటైర్ అయిన చనిపోయిన 5000 మంది కార్మికుల స్థానంలో నిరుద్యోగులకు నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని, ఉద్యోగులకు పెరిగిన నూతన వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని. కాంట్రాక్ట్, కార్మికుల వేతనాలు పెంచాలని, భద్రతా ప్రమాణాలు మెరుగు పరచాలని, పై అంశాలపై కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ఉక్కు యాజమాన్యం త్వరితగతిన స్పందించాలని ఈ సందర్భంగా కోరారు. పాలకులు ఇప్పటికైనాత్వరితగతిన స్పందించకపోతే వచ్చే ఎన్నికల్లో తెలుగు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో విభాగం కార్మికులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shubham Infra I issue the following notice to general public. My client intends to purchase the following immovable properties from (1) Smt. Sharda Rana @ Sarada Rana, w/o Ranjodh Singh Rana situated at Kapparada Village, presently calling as Madhavadhara Village, Sy No.3/3, an extent of 1444 sq. yds or 1208.209 Sq.mts, having D.No. 37-5-12/1, within the limits of GVMC, Visakhapatnam, vide Sale deed No.2944/1990, link doc.6981/1983. And (2) M/s. Rana Constructions , Rep. by its Managing Partner, Smt. Sharda Rana @ Sarada Rana, w/o Ranjodh Singh Rana, situated at Kapparada Village, presently calling as Madhavadhara Village, Visakhapatnam District, Sy No.3/3, an extent of 1444 sq.yds or 1208.209 Sq.mts, having D.No. 37-5-12/1, within the limits of GVMC, Visakhapatnam, vide sale deed No.2943/1990, link doc.6982/1983.

As such anyone have any claims, charges,mortgages,sale agreements,court attachments,court cases, legal disputes,title rights etc shall be informed to the below mentioned address in writing within 10 days of this notice to the undersigned,else it shall be deemed that there are no claims or objections over the above mentioned two schedule properties, and my client shall proceed for sale transaction. Later any objections relating to the mentioned properties will not bind my client this regard.

Schedule No.1: All the piece and parcel of the vacant land measuring 1444 sq. yds or 1208.209 Sq.mts, under sy no.3/3, Kapparada Village, presently calling as Madhavadhara Village. Boundaries of the property: **EAST:** Site today sold to M/s. Rana Constructions, **WEST:** Site belongs to Malla Nooka Raju, **SOUTH:** NH 5 Road, **NORTH:** 30 feet Road., **Measurements: East to West:** 64.98' or 19.80 mts., **South to North:** 200' or 60.96 mts.

Schedule No.2: All the piece and parcel of the vacant land measuring 1444 sq. yds or 1208.209 Sq.mts, under sy no.3/3, Kapparada Village, presently calling as Madhavadhara Village. Boundaries of the property: **EAST:** 40 Ft. wide Road, **WEST:** Land today sold to Sharda Rana @ Sarada Rana, **SOUTH:** NH 5 Road, **NORTH:** 30 feet Road. **Measurements: East to West:** 64.98' or 19.80 mts., **South to North:** 200' or 60.96 mts.

S.SATISH, Advocate
9-1-246/A,Ramatalkies Main Road, CBM Compound, Visakhapatnam-530003. **Cell: 9440330894**

జీవీఎంసీ ప్రాజెక్టులను సందర్శించిన 2వ బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జివిఎంసి చేపడుతున్న పలు ప్రాజెక్టులను రెండవ బ్యాచ్ కు చెందిన ట్రైనీ ఐ.ఏ.ఎస్ అధికారులకు వివరించాలని జివిఎంసి కమీషనరు సిఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ప్రాజెక్టు ఆఫీసర్ బంటు సన్యాసినాయుడు, పర్యవేక్షక ఇంజనీర్లు వినయ్ కుమార్, కె.వి.ఎస్ రవి, కృష్ణారావులు విశాఖ నగరానికి విచ్చేసిన 19 మంది 2022 బ్యాచ్ ట్రైనీ ఐ.ఏ.ఎస్ అధికారులకు విశాఖ నగరంలో చేపడుతున్న పలు ప్రాజెక్టులను చూపించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా కాపులుప్పాడ లో జిందాల్ చేపడుతున్న చెత్త నుండి విద్యుత్ తయారు చేయు ప్రాజెక్టును, ఫ్లోటింగ్ సోలార్ వ్యవస్థను, ఎంవిపి లో గల స్పోర్ట్స్ ఎరీనాను ఐ.ఏ.ఎస్ లకు వారు వివరించారు. నగరంలోని వ్యర్ధాలను కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు తరలించడం ద్వారా చెత్త నుండి విద్యుత్తు తయారు చేసే ప్రాజెక్టును వివరించారు. తద్వారా నగరం లో కాలుష్యం తగ్గించడమే కాకుండా నగర అవసరాలకు విద్యుత్ ను వినియోగించవచ్చుననే ప్రక్రియను తెలిపారు. ముడసర్లోవ లో గల ఫ్లోటింగ్ సోలార్ వ్యవస్థ ద్వారా 40 శాతం విద్యుత్ జీవీఎంసీ ఆదా చేయగలుగుతుందని వారికి తెలిపారు. నగర ప్రజల సౌకర్యార్థమై, అత్యంత ఆధునికమైన క్రీడా సదుపాయాలతో నిర్మించిన స్పోర్ట్స్ ఎరీనాను వారికి చూపించి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిందాల్ కంపెనీ ప్రతినిధులు, ఫ్లోటింగ్ సోలార్ వ్యవస్థ నిర్వాహకులు, జివిఎంసి కార్య నిర్వాహక ఇంజనీరు దిలీప్, ఏపీ టూరిజం ఎస్కార్ట్ వైయస్ రావు, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సత్యవతి చేతి పిండి వంటలకు యమ క్రేజీ

పిండి వంటలతో స్వయం ఉపాధి పొందుతున్న గృహిణి నంబారి సత్యవతి

విశాలాంధ్ర - చింతపల్లి : పిండి వంటలతోనే స్వయం ఉపాధి పొందుతున్నానని లోతుగెడ్డ జంక్షన్ గ్రామానికి చెందిన గృహిణి నంభారి సత్యవతి అన్నారు. భర్త కాలం చేయడం, కుమారులు లేక పోవడం, కుమార్తెలకు వివాహాలు జరగడంతో ఒంటరిగా ఉన్న సత్యవతి తన భర్త స్వర్గీయ నంబారి తాతాలు ఉన్నంత కాలం నడిపిన చిన్నపాటి కిరాణా వ్యాపారాన్ని చూసుకుంటూ జీవనం సాగించేది. కాలక్రమంలో గ్రామంలో కిరాణా, తదితర వ్యాపారాలు పెరిగి పోవడంతో ఒంటరి మహిళ గా ఉన్న ఆమె కిరాణా వ్యాపారులతో పోటీ పడలేక ప్రత్యామ్నాయ వ్యాపారం చేయాలని ఆలోచన చేశారు. పక్క ఇంటిలో ఉన్న అమ్మాయి మేరీని సహాయంగా తీసుకుని శీతల (కూల్ డ్రింక్స్) పానీయాలు, పిండి వంటల వ్యాపారం ప్రారంభించారు. పిండి వంటల వ్యాపారాన్ని అంచెలంచెలుగా పెంచుతూ రకరకాల పిండి వంటల రుచులను ఈ ప్రాంతీయులకే గాక, ఆంధ్ర కశ్మీర్ గా పేరొందిన లంబసింగి, తాజంగి, చెరువుల వేణం, ఇదే మార్గం లో జీ మాడుగుల మండలం కొత్తపల్లి జలపాతం తదితర చోట్లకు తరలివచ్చే పర్యాటకులకు పరిచయం చేశారు.

పిండి వంటల తయారీ లో ఎంతో ప్రావీణ్యం గడించిన ఆమె చేతితో తయారు చేయబడిన పిండి వంటలను రుచి చూసిన స్థానికులు, పర్యాటకులు ఆ రుచులను మరువ లేరంటే అతిశయోక్తి కాదు. ఆమె తయారు చేసే గారెలు, బూరెలు, బోండాలు, వివిధ రకాల బజ్జీలు, నేతి గారెలు, జంతికలు, మసాలా బోండాలు, ఖాజా, జిలేబీ ఇలా అనేక రకాల రుచి కరమైన పిండి వంటలకు పెట్టింది పేరు లోతుగెడ్డ జంక్షన్ కు చెందిన గృహిణి నంబారి సత్యవతి అని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.ఇటువంటి రుచులను రుచి చూసేందుకు మన్యానికి తరలివచ్చే పర్యాటకులు లోతుగెడ్డ జంక్షన్ లో తయారయ్యే పిండి వంటలను రుచి చూసేందుకు రావాలని ఆమె కోరారు.

పెదముషిడివాడలో ఆగని గ్రావెల్ అక్రమ తవ్వకాలు

మొద్దు నిద్రలో అధికార యంత్రాంగం

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ మండలం పెదముషిడివాడలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు ఆగడం లేదు. ఈ పంచాయితీలో నిత్యం జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలపై ఎన్ని పిర్యాదులు ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. దీంతో పకృతి సంపద కనుమరుగవుతోంది. నిబంధనలకు తూట్లు పొడుస్తూ స్థానిక మట్టి దొంగలు ప్రభుత్వాదాయానికి భారీగా గండి కొడుతున్నారు. దీంతో రోజూ రాత్రి వేళల్లో వేల క్యూబిక్ మీటర్ల గ్రావెల్ తరలిపోతోంది. ఇది వరకూ సర్వే నెంబర్లు 398, 407, 409లలోని చెరువులు, కొండబంజర్లలో లక్షల కూబిక్ మీటర్ల గ్రావెల్, మట్టి తరలించి కోట్లు దోచేశారు. ప్రస్తుతం కొన్ని రోజులుగా 367 ల్యాండ్ పూలింగ్ ప్రాంతంలో యదేచ్ఛగా అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుపు తున్నారు. ఒక్కో రోజు ఒక్కో ట్కెంలో గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయి. తవ్వకాలు జరిపే సమయంలో మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖాధికారులకు ఫోన్ చేసినా స్పంధించడంలేదన్న ఆరోపణలు ఉన్నాయి. మైనింగ్ అధికారుల్కెతే పిర్యాదుదారుల ఫోన్ నెంబర్లను బ్లాక్ చేస్తున్నారు. పైగా రెవెన్యూ అధికారులకో, పోలీస్ అధికారులకో, విజిలెన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకో ఫోన్‌చేసుకో మని పిర్యాదు దారులకు ఉచిత సలహాలు ఇస్తున్నారు. రెవెన్యూ అధికారులు అయితే అసలు స్పందించే పరిస్థితిలో లేరు. ఓ పక్క వీఆర్వో కూడా నాకొక్కడిదే బాధ్యత కాదంటూ తప్పించుకుంటున్నారు. మరో పక్క పోలీస్‌లకు సమాచారం ఇచ్చినా సిబ్బంది ఎవరూ లేరని చెప్పేస్తున్నారు. నిత్యం పెదముషిడివాడ నుంచి లంకెలపాలెం కూడలి మీదుగా గ్రావెల్ లారీలు రైరై మంటూ పోలీస్ సిబ్బంది ముందు నుంచే పరుగులు పెడుతుంటాయి. అయినా పట్టించుకున్న దాఖలాలు కనిపించదు. స్పందనలో పిర్యాదు చేసినప్పటికీ రెవెన్యూ, మైనింగ్ అధికారులు తప్పుడు ఎండార్స్‌మెంట్‌తో పిర్యాదను క్లోజ్ చేయిస్తున్నారు. ముఖ్యంగా మంత్లీల పుణ్యమా అని అధికారులు పట్టించుకోలేదన్న విమర్శలు కూడా లేకపోలేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు దృష్టి సారించి ఈ అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయాలని, అక్రమ గ్రావెల్ తవ్వకాలకు పాల్పడుతున్న స్థానిక గ్రావెల్ దొంగలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ సంపదను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

నోటీసులిచ్చినా పట్టువీడని అంగన్వాడీలు

విశాలాంధ్ర - పరవాడ : సుప్రీంకోట్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేసే వరకు సమ్మె ఆపేది లేదని అంగన్వాడీ కార్యకర్తలు స్పష్టం చేసారు. తెలంగాణా కంటే వెయ్యి రూపాయలు అధనంగా ఇస్తానని ఇచ్చన హామీ ఏమైందని అంగన్వాడీలు సీఎం జగన్‌ను ప్రశ్నించారు. సమస్యల పరిష్కారంపై అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 32వ రోజుకు చేరుకుంది. పరవాడ తహాశీల్దారు కార్యాలయం ఎదుట అంగన్వాడీలు ప్రభుత్వానికి వ్యవతిరేకంగా నినాదాలు చేసారు. ఈ సంధర్భంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి, సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఆర్ శంకరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. అంగన్వాడీలపై ప్రభుత్వం కక్షకట్టిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం దుర్మార్గం అన్నారు. అంగన్వాడీల వేతనాలు పెంచకపోవడం, ఎస్మా చట్టం ప్రయోగించడం, అంగన్వాడీలకు నోటీసులు జారీ చేయడం పక్కనబెట్టి ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అక్కమ్మ, ఎం.రమణి, సీహెచ్ దేవి, ఈశ్వరమ్మ సత్య, ఉమా తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర - యస్. రాయవరం : అంగన్వాడీ లు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె ఈరోజు కు ముప్పై మూడు రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో జగనన్నకు చెబుదాం, కోటి సంతకాలు సేకరణ తదితర ముగ్గులు, గొబ్బెమ్మలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... కనీస వేతనాలు అమలు చేసే వరకూ, గ్రాట్యుటీ అమలు చేసే వరకూ ఈ సమ్మె ను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, యూనియన్ నాయకులు లక్ష్మి, సీతారత్నం, వెంకటలక్ష్మి,పద్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మునిగిపోతున్న వైసీపీని కాపాడుకునేందుకే సీఎం జగన్ ప్రజాయాత్ర

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మునిగిపోతున్న నావలాంటి వైకాపా నుంచి సురక్షితంగా బయటపడేందుకు అనేక మంది ప్రయత్నిస్తున్నారని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. విశాఖలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీలకు కూడా జగన్ కలిసే అవకాశం ఇవ్వడం లేదని, ఆయన్ను రెండుసార్లే కలిసినట్లు కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ చెప్పారన్నారు. పెనమలూరు సీనియర్ ఎమ్మెల్యే ప్రత్యామ్నాయం చూసుకుంటున్నారని, అంబటి రాయుడు ఏవేవో ఊహించుకొని వైకాపాలోకి వెళ్లి పరుగులు చేయకుండానే బయటకు వచ్చేశారన్నారు. ఇప్పుడేమో జనసేన వైపు చూస్తున్నారని, ఎమ్మెల్యేల బదిలీలు ఇంత పెద్దఎత్తున ఎప్పుడూ చూడలేదని, 50 శాతం ఎమ్మెల్యేలు వైకాపాను వీడే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ నెల 20న భీమిలి నుంచి జగన్ ప్రజాయాత్రలు ప్రారంభిస్తారట, ఆయనకు ప్రజల నుంచి ఛీత్కారాలు తప్పవని, ఉమ్మడి విశాఖలో ఒక్క స్థానంలోనూ వైకాపా గెలిచే అవకాశమే లేదని గంటా శ్రీనివాసరావు చెప్పారు. విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలతో అధికారంలోకి రావాలని జగన్ చూస్తున్నారని, ఉపాధ్యాయులు ఎన్నికల విధుల్లోకి రాబోతున్నారని, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరుగుతాయని ప్రజల్లో విశ్వాసం నెలకొంటోందన్నారు. ప్రజాదరణ వున్నపుడు పరదాల అవసరం జగన్ కు ఏమి వచ్చింది అని ఎద్దేవా చేశారు. శాసనసభ సభ్యుల స్థానాలను మారు స్తున్నారని, మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదని, జగన్ నే మార్చాలి అని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్త ప్రభుత్వాన్ని చూస్తామని అన్నారు ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత ఈ రాష్ట్ర ప్రజలు ఆనందంగా పండగ చేసుకుంటారని అన్నారు సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి ఎర్నాగుల జగదీష్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయి వెంకట రమణ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సతివాడ శంకర రావు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసం

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారి ఆలయంలో ఓ ప్రయివేట్ సంస్థలో నాలుగవ తరగతి ఉద్యోగి ఉద్యోగాలు ఇప్పిస్తాను అను మోసానికి పాల పడినట్లు ఆలస్యంగా వెలుగు లోనికి వచ్చింది. ఉద్యోగాల పేరుతో మోసం దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తి తెలిపిన వివరాలు ప్రకారం. పెందుర్తి ప్రాంతానికి చేందిన లాలం మోహన్ దేవ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీ ద్వారా నాల్గవ తరగతి ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అప్రానికి నగరానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ సహకరించినట్టు తెలిసింది. అదే సంస్థ నుంచి మాట్లాడుతున్నట్టుగా' మోహన్ ఫోన్‌లో నమ్మించి పలువురు నిరుద్యోగుల నుంచి ఉద్యోగాలిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేశాడు. అతని బారిన పడిన వారిలో ఒక బాధితుడు ఎంతకీ ఉద్యోగం రాకపోవడంతో ఈనెల 1న ఈఒఓను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఈఓ ఆదేశాల మేరకు ఏతఈఓ నరసింగరావు విచారణ జరపగా మోహన్ నేరాన్ని అంగీకరించడంతో అతన్ని విధుల నుంచి తొలగించారు. అతను నలుగురు యువకుల నుంచి రూ.50 వేలు చొప్పున వసూలు చేసినట్లు సమాచారం.

అనకాపల్లి డిఆర్డిఏలో 8 కోట్ల అక్రమాలపై ఏపిఎం ముగ్గురు సీసీలు సస్పెండ్

విశాలాంధ్ర - గొలుగొండ : అనకాపల్లి డిఆర్డిఏ లో 8 కోట్ల ఎస్ హెచ్ జీ రుణాల్లో అక్రమాలకు బాధ్యతలను చేస్తూ ఏపిఎంతో సహా ముగ్గురు సీసీలను సస్పెండ్ చేస్తూ ప్రాజెక్టు డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు కానీ అసలైన ఇంటి దొంగలపై కూడా చర్యలు చేపట్టాలని ప్రజా సంకల్ప వేదిక (ఆర్టిఐ) రాష్ట్ర కార్యదర్శి జక్కు నరసింహమూర్తి డిమాండ్ చేశారు. అనకాపల్లి మండలం సత్యనారాయణ పురం గ్రామం గుండాల వీధి మరికొన్ని చోట్ల నకిలీ గ్రూపులు ఏర్పాటు చేసి సుమారు 8 కోట్ల రూపాయలు అక్రమాలు జరిగాయని వెలుగు సిబ్బంది బ్యాంకు అధి కారులతో చేతులు కలిపి స్వాహా చేశారని విచారణలో నిర్ధారించి గతంలో సత్యనారాయణపురంలో భాగ్యులను చేస్తూ సీసీని సస్పెండ్ చేశారని ఇప్పుడు గుండాల వీధిలో అక్రమాలకు బాధ్యులను చేస్తూ అనకాపల్లి ఏపీఎం సింహాచలం, ఎం యు జి ఆర్ నాయుడు సిసి (అనకాపల్లి) కొండబాబు సిసి (అనకాపల్లి) లక్ష్మి సిసి (అనకాపల్లి) లను సస్పెండ్ చేశారు కానీ అసలైన ఉద్యోగులును తప్పించి కింది స్థాయి వారిని సస్పెండ్ చేయడం సరి కాదని ఆయన అన్నారు.

గిరిజన గ్రామాల్లో బట్టలు పంపిణీ

విశాలాంధ్ర - మారేడుమిల్లి : మండలంలో చెట్లవాడ పంచాయతీ గొందివాడ గ్రామంలో శనివారం నాడు ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ రవీంద్రనాథ్ ఆదేశాల మేరకు మారుమూల గ్రామమైన గొందివాడ గ్రామంలో ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో వృద్ధులకు పిల్లలకు మరియు స్త్రీ పురుషులకు దుప్పట్లు బట్టలు పిల్లలకు ఆట వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - చీడికాడ : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మె 33వ రోజుకు చేరుకుంది మండల కేంద్రంలోని అంగన్వాడీ లు శనివారం భిక్షాటన చేస్తూ తమ నిరసనలు తెలియజేశారు. ఈసందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి రొంగళి దేముడు నాయుడు యూనియన్ నాయకులు జానకి రాజులమ్మ మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు మాతృ శిశు మరణాలు తగ్గించడంలోనూ పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న వారిపై ప్రభుత్వం చిన్న చూపు చూడడం తగదన్నారు ప్రభుత్వం స్పందించి తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్లు వర్కర్లు పాల్గొన్నారు.

పరవాడ సిఐగా ఎస్.బాలసూర్యారావు

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ సర్కిల్ ఇన్ స్పెక్టర్‌గా ఎస్. బాల సూర్యారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ పెదిరెడ్ల ఈశ్వరరావు శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గకు బదిలీ కావడంతో ఆ స్థానంలో బాల సూర్యారావును నియ మించారు. ఈ సందర్భంగా సీఐ బాల సూర్యారావు మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పని చేస్తా మన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్ఐలు, స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా శ్రమదానం

విశాలాంధ్ర - చింతపల్లి : స్వచ్ఛ గ్రామమే లక్ష్యంగా గిరిజనులు శ్రమదానానికి ఉపక్రమించారు. కొమ్మంగి పంచా యతీ కొలపరి గ్రామస్తులంతా కలిసి గ్రామ పరిసరాలను పరిశుభ్రం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. కొలపరి గ్రామ పెద్ద, వార్డు సభ్యుడు రాజారావు అధ్యక్షతన వాలంటీర్.మర్రి కమల లు స్వచ్ఛ చ్ఛభారత్ నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేసుకున్నారు. ప్రస్తుతం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామానికి తరలివచ్చే బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు స్వగ్రామం స్వాగతం పలకనుంది. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు రాజారావు మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాలే సాకారంగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని, తదనుగుణంగా గ్రామస్తులంతా ఐకమత్యంతో శ్రమదానం చేసుకుంటే గ్రామాలు బాగుపడడమే గాక ప్రతి ఒక్కరికి మెరుగైన ఆరోగ్యం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ చరిత్రాత్మకం

విశాలాంధ్ర - కశింకోట : భారతదేశంలో గర్వించే విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంచి ఆలోచనతో 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున ఈ నెల 19వ తేదీన విగ్రహావిష్కరణ వేడుకలు జరుగుతున్నాయని ఇంతటి చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాను అని జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లి బాబు శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక దళితుల నాయకుడు మాత్రమే కాదని అన్ని కులాల వారికి అన్ని వర్గాల వారికి రాజ్యాంగ స్ఫూర్తినిచ్చిన మహానేత అందరివాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. దేశ పరిపాలన విధానమే ఆయన రాసిన రాజ్యాంగం ద్వారా నడుస్తుందని సర్పంచ్ నుండి రాష్ట్రపతి వరకు రాజ్యాంగాన్ని బట్టి వాళ్ళ విధులు బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఆ మహనీయుని విగ్రహావిష్కరణకు అనకాపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో బయల్దేరి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కశింకోట గ్రామంలో 90 శాతం పనులు 15 కోట్లతో పూర్తి చేశామని మరో కోటి రూపాయలు తో త్వరలో పనులు ప్రారంభిస్తున్నామని అన్నారు. స్థానిక నెంబర్ -2 స్కూల్ వద్ద 20 లక్షలు , కనకమహాలక్ష్మి వీధిలో 10 లక్షలు, గవరపేట మధ్య వీధుల 10 లక్షలు, పూసర్ల వీధిలో ఐదు లక్షలు, తో రోడ్లు కాలువలు నిర్మాణం చేశామని, రానున్న ఎండాకాలం ని దృష్టిలో పెట్టుకొని బోర్లు వేసి పైపులైన్ ద్వారా నీటిని అందించి నీటి ఎద్దడి లేకుండా చేస్తామన్నారు. గ్రామంలో ప్రముఖ చిత్రకారుడు వడ్డాది పాపయ్య విగ్రహాన్ని త్వరలో ఆవిష్కరించ బోతున్నామని ఆ మహోన్నత కార్యక్రమాన్ని మంత్రి అమర్నాథ్ చేతుల మీదుగా జరపబోతున్న మన్నారు. కశింకోట అభివృద్ధికి ముఖ్య కారకులైన మంత్రి అమర్నాథకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు.

ఘనంగా శోభన్ బాబు 88వ జయంతి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ గ్రేటర్ విశాఖపట్నం గోపాల పట్నంలో శోభన్ బాబు 88వ జయంతి కార్యక్రమం జరిగింది. ముందుగా శోభన్ బాబు చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. అనంతరం నందవరపు సోములు ప్రసంగించారు. గౌరవ అధ్యక్షులు చందు సుబ్బారావు ప్రసంగిస్తూ శోభన్ బాబుకు 1975 స్వర్ణ యుగమని చెప్పవచ్చు అన్నారు. క్రమశిక్షణ, కృషి ,పట్టుదలతో చిత్రసీమలో అంచేలంచెలుగా ఎదిగి అవార్డులు, రివార్డులు, ప్రశంసలు అందుకొని వరుసుగా 4 నంది అవార్డులు, ఆరు ఫిలింఫేర్ అవార్డులు అందుకున్న ఏకైక నటుడు అన్నారు. 60 ఏళ్లకే చిత్ర పరిశ్రమ నుంచి నిష్క్రమించి "పరుగు ఆపడం ఒక కళ "అన్నట్టు మంచి అవకాశాలు ఉన్నప్పుడే అన్న మాటకు కట్టుబడి చిత్ర పరిశ్రమ నుంచి నిష్క్రమించి దశాబ్దం పాటు ప్రశాంతంగా కుటుంబంతో గడిపి, 16 సంవత్సరాల క్రితం మన నుండి దూరమై సుధీర తీరాలకు వెళ్లిపోయిన ఆయన అభిమానులు హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారు. అని శోభన్ బాబు సేవా సంఘం అధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. ఈ కార్యక్రమంలో కే.నూక రాజేశ్వరరావు, గోరంట్ల సింహాచలం, భాస్కర్ పాణిగ్రహి, పికన్నం నాయుడు, టి.రామచంద్రరావు, విశ్వేశ్వరరావు, ధనపాల్ గజేంద్ర మొదలగువారు ప్రసంగించారు. కార్యక్రమంలో పలువురు అభిమానులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలో రేకపల్లిలో 33 రోజులుగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర సిఐటియు కమిటీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు చేపట్టిన అంగన్వాడిల సమ్మె శనివారం నాటికి 33 రోజులకు చేరింది ఈ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కారంచెయడంలో నిర్లక్ష్యంవహించడం వలన చేసేది లేక ఏకంగా దీక్ష శిబిరం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్‌లు సిఐటియు యూనియన్ సంతకాల సేకరణను చేపట్టారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూనేమ్ సత్యనారాయణ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు సున్నం రంగమ్మ మండల కార్యదర్శి ముసురు రాజేశ్వరి మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి మా యొక్క సమస్యలను పరిష్కరించాలని ఈ కార్యక్రమంలో భాగంగానే నేడు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజల నుండి సంతకాల సేకరణను చేపట్టామని వారు గుర్తు చేశారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిహెచ్ సుబ్బారావు సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు కమ్మచిచ్చు సత్యనారాయణ నాల్లారపు ప్రకాష్ రావు. తదితరులు పాల్గొన్నారు.

ఏపీ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ కృషి

బీజేపీ కన్వీనర్ గొర్లె రాము నాయుడు

విశాలాంధ్ర - పెందుర్తి : ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ విశేష కృషి చేస్తున్నారని పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ గొర్లె రాము నాయుడు అన్నారు. వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని సబ్బవరం మండలంలోని అసకపల్లి, గొల్లల పాలెం సచివాలయాల పరిధిలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామునాయుడు మాట్లాడుతూ మండలంలో నేటి నుంచి ఈ నెల 26 వరకు అన్ని గ్రామాల్లో సంకల్ప యాత్ర జరుగుతుందని మండలంలోని అధికారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం సమకూర్చుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసేందుకు పార్టీ పెద్దలకు దరఖాస్తు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొంప నర్సింగరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు వనం సత్యనారాయణ, అసెంబ్లీ కో కన్వీనర్ రెడ్డి రాము నాయుడు, సర్పంచి కర్రి నర్సింగరావు, ఎంపీటీసీ కర్రి అప్పారావు, ఉప సర్పంచి కరణం సురేష్, సచివాలయం కన్వీనర్ కాపుశెట్టి నీలమణి, ఈ ఓ బాబూరావు, మండల అధికారులు పాల్గొన్నారు.

కొడుకు మృతికి కోడలే కారణం.. మృతుని తల్లి పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర - కశింకోట : కొడుకు మృతికి కోడలే కారణమని తల్లి వెంకయ్యమ్మ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. పోలీసు వారు చెప్పిన వివరాల్లోకి వెళ్తే అనకాపల్లి జిల్లా కశింకోట మండలం బయ్యవారం ఎస్సీ కాలనీకి చెందిన బరుకు గోవింద (43) శుక్రవారం రాత్రి అనుమానస్పథ స్థితిలో చనిపోయాడు. శనివారం ఉదయం అతడు చనిపోయినట్టు తెలుసుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు డిఎస్పి సుబ్బరాజు సంఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. క్లూస్ టీం, డాగ్స్ స్క్వాడ్ ను రప్పించి ఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానికుల నుండి వివరాలు సేకరించారు. తన కొడుకు మరణం సహజమైనది కాదని, అతని మృతికి తన కోడలు శివలక్ష్మి కారణమని వెంకయమ్మ తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృత దేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం వందపడకల ఆసుపత్రికి తరలించారు. సిఐ వినోద్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు మృతుడి భార్య శివలక్ష్మిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

క్యాన్సర్ రోగికి 10,707 రూపాయల విరాళం అందజేత

విశాలాంధ్ర - చింతపల్లి : క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ విశాఖ సాయి దుర్గ ఆసుపత్రులు వెంటిలేటర్ పై ఉన్న క్యాన్సర్ రోగికి మనం ఫౌండేషన్ ద్వారా సోషల్ మీడియా వేదికగా సేకరించిన విరాళం 10,707 రూపాయలను ఆ వ్యాధిగ్రస్తురాలు రాము (44) అంద జేయడం జరిగిందని మనం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెద్దిరెడ్ల గౌతమ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా క్యాన్సర్, ల%శీ%గ్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న రాము విశాఖలోని సాయి దుర్గ ఆసుపత్రిలో ప్రస్తుతం వెంటిలేటర్ పై ఉన్నారన్నారు. శస్త్ర చికిత్స చేయించుకునేందుకు సరిపడా డబ్బులు లేక బాధపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తమ వంతుగా ఆమెకు ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో సామాజిక మాధ్యమాల ద్వారా విరాళాలు సేకరించడం జరిగిందన్నారు. సేకరించిన10,707 రూపాయలు విరాళంగా వచ్చిందన్నారు. ఈ విరాళాన్ని రోగి కుటుంబానికి అంద చేయడం జరిగిందన్నారు. ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ పెద్దమనసుతో ముందుకు వచ్చి తమకు మరింత ప్రోత్సాహాన్ని ఇవ్వాలని ఆయన కోరారు.

పుత్తడి గైరంపేటలో క్యాన్సర్ మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - గొలుగొండ : హెూమి బాబా క్యాన్సర్ హాస్పటల్ ఆధ్వర్యంలో మండలంలో పుత్తడి గైరంపేట గ్రామంలో శనివారం పాఠశాల ప్రాంగణంలో మెడికల్ క్యాంపు సర్పంచ్ పత్తి రమణ సమక్షంలో నిర్వహించారు ఈ మెడికల్ క్యాంపుకు మండలంలో అనేక గ్రామాల నుండి టీవీ క్యాన్సర్ పేషెంట్లు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది క్యాన్సర్ హాస్పటల్ సిబ్బంది సంగీత ధనుంజయ నాయుడు వారి యొక్క సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశాఖలో సంక్రాంతి ఉత్సవాలు అభినందనీయం

విశాలాంధ్ర– విశాఖపట్నం : ఆధునికత కావాలి...అదే సమయంలో మన నాగరికతను మరువరాదని సినీ నటుడు పూడిపెద్ది సాయికుమార్ అన్నారు. రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహా రావు అధ్యక్షతన టీం జీవీఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా సంక్రాంతి సంబరాలు 2024 లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక రాయభారిగా విశాఖ నగరం నిలుస్తుందన్నారు. నేడు విశాఖలో చేస్తున్న సంక్రాంతి ఉత్సవాలు భవిష్యత్ తరానికి అందించే సాంస్కృతిక సంపదగా పండుగలు నిలుస్తాయన్నారు. తన తండ్రిది విజయనగరం జిల్లా కల్లేపల్లి అగ్రహారం, తాను శ్రీకాకుళం జిల్లా అల్లుడినేనన్నాని చెబుతూ తనకు ఉత్తరాంధ్రతో ఎంతో అనుబంధం ఉందన్నారు. మన నాగరికతను, ఉత్తరాంధ్ర సంప్రదాయాలు, కళలను నేటి తరానికి పరిచయం చేస్తూ, విశాఖలో పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేసిన విధానం అభినందించారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, కళలను భవిష్యత్ తరానికి అందించే బాధ్యతను టీం జీవీఎల్ సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. ఈ సంబరాలతో విశాఖలో పండగ వాతావరణం వెల్లివిరిసింది. మహా సంక్రాంతి సంబరాలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డప్పు వాయిద్యాలు, తోటపెద్దులు, గంగిరెద్దులు, థింసా నృత్యాలు, కోలాటం, కర్రసాము, సంగీత విభావరి నగర వాసులను పండుగ వాతావరణంలో అలరించాయి. అదే విధంగా వేదికపై ప్రదర్శించిన శ్రీ రామాయణ నృత్య రూపకం ఆహూతులను రామకథను కళ్ల ముందు ఆవిష్కరించాయి. రాజ్యసభ సభ్యులు జీవిఎల్ నరసింహా రావు మాట్లాడుతూ విశాఖ ప్రజలు తమ కుటుంబంతో కలసి పండుగను జరుపు కునే కార్యక్రమంగా దీనిని నిర్వహిస్తు న్నామన్నారు. ఆదివారం ఉదయం 4 గంటల నుంచి ఇదే ప్రాంగణంలో భోగి మండలు, మధ్యాహ్నం 3 గంటల నుంచి చిన్నారులకు బోగిపళ్లు పోసే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా జబర్దస్త్ బుల్లెట్ భాస్కర్ టీం చేసిన స్కిట్ కడుపుబ్బ నవ్వించింది.

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర – కూర్మన్నపాలెం : విశాఖ స్టీల్ ప్లాంట్ బి.ఎఫ్ –3కు చెందిన స్లాగ్ గ్రానులేషన్ పాట్ (ఎస్టిపి) –3లో శనివారం సాయంత్రం. అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కొద్దిపాటి పిలుడు సంభవించి మంటలు ఎగిసిపడ్డాయి. కార్మిక నాయకుల సమాచారం మేరకు.. బ్లాస్టు ర్నెస్లో తయారయ్యే స్లాగ్ను సాధారణంగా ఎస్ పికు పంపుతారు. ఎసీపిలో సమస్యలు తలెత్తినప్పుడు ఆ స్లాగ్ను బయట ఉన్న ఓపెన్ పిట్కు పంపు తారు. ఫర్నేస్లో ఉత్పత్తి ప్రక్రియ కొనసాగుతుండగా తయారైన స్లాగ్ను ఓపెన్ పిట్కు తరలించారు. బిఎఫ్–3 ఓపెన్ పీట్ గత 23 నెలలుగా నిరుపయోగంగా ఉండటంతో మొదటి సారి స్లాగ్ను ఒంపడంతో పిట్ నుంచి కొద్దిపాటి పిలుడు సంభవించి అందులోంచి మంటలు ఎగిసి పడ్డాయి. వెంటనే సమాచారం అందుకున్న సీఐఎస్ఎఫ్ ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలంకు చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ సంఘటనలో ఎక్విప్మెంట్కు గాని ఉత్పత్తికి గాని ఎటువంటి నష్టం వాటిల్లలేదని అధికారుల సమాచారం. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. విషయం తెలిసి కార్మిక నాయకులు సంఘటనా స్థలంకు వెళ్లి అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఉత్పత్తి ప్రక్రియ కొనసాగుతుండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

బీఎఫ్– 3 సమీపంలో చిన్న సంఘటన... ఉక్కు యాజమాన్యం

బీఎఫ్ –3 సమీపంలో ఉన్న ఫ్లాగ్ పిట్లో జరిగిన సంఘటన వల్ల మంటలు ఎగిసాయని, అవి సమీప చెట్లు పొదలకు కూడా అంటుకుని వ్యాపించాయని ఉక్కు యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. సీఐఎస్ఎఫ్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలంకు చేరుకుని మంటలను అదుపు చేశారన్నారు. ఈ సంఘటన వల్ల ఉత్పత్తికి గాని, ఎక్విప్మెంట్కు గాని ఎటువంటి నష్టం జరగలేదని, ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపింది.

అంగన్వాడీల కుటుంబాలను సంక్రాంతి పండగకు దూరం చేసిన వైసీపీ

సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర – చింతపల్లి : సంక్రాంతి పండుగకు అంగన్వాడీలను దూరం పెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కు తుందని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 33వ రోజు కు చేరుకున్నప్పటికీ ఆ సమస్యలు పరిష్కరించాలన్న చిత్తశుద్ధి వైకాపా ప్రభుత్వానికి లేకపోవడం వలన 33వ రోజు అయిన శనివారం స్థానికంగా నిర్వహిస్తున్న అంగన్వాడీల సమ్మె శిబిరంలో అంగన్వాడీలతో కలిసి కాలికంచాలు నెత్తిన బోర్లించుకొని ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నేరుగా అంగన్వాడీలతో చర్చించకపోవడం, సకల శాఖల మంత్రి సజ్జలతో మాట్లాడించటం, అసలు సజ్జల ఏ శాఖ మంత్రి అనేది ఎవరికి తెలియకపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. సమ్మె కాలం నాటి జీతాలు ఉంచుకొని మిగిలిన జీతాలు మాత్రమే ఇవ్వటం చూస్తుంటే ఎంత మిగిలితే అంత మంచిది అన్న ధోరణిలో ఈ ప్రభుత్వం ఉందని కనబడుతుందని విమర్శించారు. టీచర్ కి 3500 చొప్పున కోత విధించి 8500 మాత్రమే ఇచ్చారని, సమస్యలు పరిష్కారం కాకుంటే సమ్మె చేస్తాం అని ముందే నోటీసు ఇవ్వటం లేదా అని ప్రశ్నించారు. పండగ పూట కూడా పస్తులు ఉంచి అంగన్వాడీల అక్కా చెల్లెమ్మలను రోడ్లపై సమ్మె చేసే స్థితికి తీసుకువచ్చిన ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు. అంగన్వాడీలు చేసే పోరాటం ఊరికే పోదని వారి ఉసురు వైకాపా ప్రభుత్వానికి తగలక తప్పదన్నారు. ఎన్ని కష్టాలైనా ఎదుర్కొని డిమాండ్లను సాధించి సమ్మె విరమిస్తామని అంగన్వాడీలు మొక్కవోని దీక్షలో ఉన్నారన్నారు. సంక్రాంతి పండుగ తెలుగు వారికి ఆనందం నింపేదని అటువంటి పండగకు అంగన్వాడీ అక్కచెల్లెమ్మలను దూరం పెట్టడం అంటే 45 ఏళ్ల అంగన్వాడి సర్వీసులో జగన్మోహన్ రెడ్డి మొదటి వాడవుతాడన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు చెల్లయమ్మ, ప్రసన్న, నాగమణి, రాములమ్మ, రాణి, గంగా భవాని, అధిక సంఖ్యలో వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీలు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

విశాలాంధ్ర – విశాఖ : ఉద్యమాలు, పోరాటాల ద్వారానే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాలను అడ్డుకుంటామని మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.నల్లయ్య అన్నారు. జీవీఎంసీ ఎదురుగా ఉన్న స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాట నిరసన దీక్ష శిబిరంలో ఏఐటీయూసీ అనుబంధంగా విశాఖ జిల్లా మత్స్య కార్మిక సంఘం కార్మికులు కూర్చొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ళలో అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని అన్నారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు కార్మికవర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక దేశంలోని ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడుతున్నారని విమర్శించారు. ఇప్పటికే అనేక పరిశ్రమలు, సంస్థలు ప్రైవేటుపరం అయ్యాయని అన్నారు. విశాఖలో ఉన్న భారీ ప్రభుత్వ రంగ పరిశ్రమ ఉక్కు కర్మాగారాన్ని నూటికి నూరు శాతం అమ్మాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని ధ్వజమెత్తారు. స్టీల్ ప్లాంట్ కు అనేక ఇబ్బందులు సృష్టించి నష్టాల సాకుతో అమ్మేయడానికి కుట్ర పన్నుతోందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం నాయకులు జి.లక్ష్మణరావు, సిహెచ్ కాసుబాబు, ఈ పార్వతి, కే గంగ, ఎల్లయ్యమ్మ, కాశి, తదితరులు పాల్గొన్నారు.

వారపు సంత కిక్కిరిసింది

విశాలాంధ్ర – హుకుంపేట : మండల కేంద్రంలో శనివారం వారపు సంత కిక్కిరిసింది ఎన్నడులేని విధంగా ప్రజలు రావటంతో సంత కిటకిట లాడి ది. సంక్రాంతి పండుగా కావ టం, పాఠశాలలు సెలవులు ఇవ్వ టంతో వారపు సంతకు చిన్న పెద్ద ప్రతి ఒక్కరు వచ్చారు. పండుగా ముందు రోజు కావటంతో బట్టలు, పిండి వంటల సరుకులు కొనుగోలు చేసేందుకు అధికంగా గిరిజనులు వచ్చారు. దీంతో బట్టల వ్యాపారాలు నిత్యవసర సరుకులు వ్యాపా రాలు జోరుగా సాగాయి. శనివారం తెల్లవారు నుంచి ఒక్క రీతిగా సంతకు ప్రజలు రావటం అధికంగా లావ దేవిలు సాగాయి. సంక్రాంతి పండు గాను పురస్కరించుకుని కోళ్ల అమ్మ కాలు, కోళ్ల పందెల కోసం పందెంకోళ్ల అమ్మకాలు జోరుగా సాగాయి. వార పు సంతకు అధికంగా ప్రజలు రావ టంతో దొంగల జోరు పెరిగింది. వార పు సంతకు వచ్చిన గిరిజనుల సం చులు కోసి వాటితో ఉన్న డబ్బులు దొంగతం చేశారు. గత వారం మైదన ప్రాంతల నుంచి జట్టుగా కొందరు మహిళలు చిన్న పిల్లల్ని సంకల్లో ఎత్తుకొని వస్తున్నారు. గిరిమహి ళలు పట్టుకుని వెళ్తున్న సంచులను కత్తితో కోసి వాటితో ఉన్న పారసు, డబ్బులు తీసుకెళ్తున్నారు. గిరి మహిళలు తీసుకోచ్చిన సంచుల్లో డబ్బులు పెట్టుకోవాటం అలవాటు దీనిని గమనించిన వారు వాటిని కోచి తీసుకుంటున్నారు. అధికంగా జనాభ ఉన్న ప్రదేశల్లో గమనించి వీరు సందుల్లో దూరి డబ్బులు కోట్టేస్తున్నారు. పోలీస్ సిబ్బంది గస్తి కాస్తున్న వారు వాహనలపైనే దృష్టి తప్ప ప్రజలు ఏ సమస్యలు ఎదుర్కో టున్నారో పట్టించుకోని పరిస్థితి లేరు. డబ్బులు పోయిన వారు వారపు సంతల్లో కన్నిరుమున్నిరుగా విలపిస్తున్న పట్టించుకోక పోవటంతో దొంగలు మారంతగా రెచ్చిపోతున్నారు.

హత్య కేసులో 13 మందిపై కేసు నమోదు

విశాలాంధ్ర – పాయకరావుపేట : మండలంలోని పెదరామభద్రపురం గ్రామంలో దళితుడు గంపల నూకరాజు హత్య కేసులో 13 మందిపై కేసు నమోదు చేసి, 12 మందిని అరెస్ట్ చేసినట్లు నర్సీపట్నం ఏఎస్పీ అది రాజ్ సింగ్ రాణా వెల్లడించారు. పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ పి కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. పెదరాంబద్రపురంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్దకు చెప్పులతో వెళ్ళవద్దని వారించినందుకు పథకం ప్రకారం ఆయుధాలతో గంపల నూకరాజును తీవ్రంగా కొట్టినట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు నిర్ధారించారని తెలిపారు. ఈ దాడిలో మరో ఐదుగురు గాయాల పాలైనట్టు తెలిపారు. మృతుడు సోదరుడు గంపల సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు నిర్వహించి 13 మందిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఇందులో సీలి సత్తిబాబు, తుమ్మలపల్లి మహేష్, సీలి అప్పారావు, సీలి రత్న రాజు, సీలి రాజు, సీలి నూకరాజు, సీలి నాగేశ్వరరావు, సీలి వెంకటలక్ష్మి, సీలి నూకరత్నం, సీలి మరియా, సీలి నరేంద్ర, సీలి నూకరాజు, సీలి సూరిబాబు లపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఇందులో సీలి సూరిబాబు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, మిగిలిన 12 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏ ఎస్ పి అది రాజ్ సింగ్ రాణా తెలిపారు. ఈ సమావేశంలో సిఐలు పి. అప్పలరాజు, ఎస్. రమణయ్య, ఎస్సైలు విభీషణరావు, రమేష్, జోగారావు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర పెదగంట్యాడ : పెదగంట్యాడ టీడీపీ కార్యాలయంలో ఈ రోజు భారత రాజ్యాంగం అవతారణ రోజుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్మరించుకోవాలని 75 వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీభాయి అన్నారు. ఇ భారత రాజ్యాంగం సృష్టించుటకు తయారు చేయుతకు 2 సంవత్సరాల 11 నెలల 17 రోజులు సమయం తీసు కున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పులి రమణారెడ్డి, పులి శ్రీరామ్ రెడ్డి, ములకపల్లి పెంటయ్య, అండిబోయిన రాము నాయుడు,ఎస్ శ్రీనివాస్, మొల్లి రమణ, ఉరుకూటి వెంకటరావు, దొమ్మేరి అప్పారావు, కాకినాడ అప్పలరాజు, టేకేటి పెంటయ్య, బత్తిన పెంటయ్య, సూరిబాబు, పులి పెరుమాళ్ల రెడ్డి, బాస అప్పలరెడ్డి, పులి పోలి రెడ్డి పాల్గొన్నారు.

ప్రేమ సమాజం విద్యార్థులకు దుస్తుల వితరణ

విశాలాంధ్ర – చోడవరం : చోడవరం జవహర్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రేమ సమాజం లోని విద్యార్థులకు ఒక్కొక్క దుప్పటి, తువ్వాలు చొప్పున శనివారం అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు మంథా గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి పసుమర్తి హరిబాబు, సభ్యులు చేతుల మీదుగా సుమారు 70 మంది విద్యార్థులకు సంక్రాంతి పండుగకు, వారు కూడా ఆనందంగా వుండాలని అందజేసినట్లు తెలియజేశారు. హరిబాబు, ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పోతల ప్రకాష్, ప్రేమ సమాజం అధ్యక్షులు పూసర్ల రామారావు , మేనేజర్ సిహెచ్. ప్రసాదు రాజు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర – అనంతగిరి : అల్లురి సీతా రామరాజు జిల్లా, అనంతగిరి మండలాల ఫారెస్ట్ చెక్ పోస్ట్ గేటు నేషనల్ హైవే రోడ్డుపై అరకు నుంచి మైదాన ప్రాంతానికి వస్తున్న కారుని నుంచి ఘాటీ కోస్తున్న బైకు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్న ఘటనలో ఇద్దరికు తీవ్ర గాయాలు అయ్యాయి ఈ ఘటనలో బీంపోలు పంచాయతీ పరిధి నందకోట గ్రామానికి చెందిన తామరపల్లి, దిలీప్ కుమార్ జీనాబదు పంచాయతీ వెటర్నరీ అసిస్టెంట్, సిరుగం, జగదీష్ లకు సరిరా భాగంలో తీవ్రమైన గాయాలు పాలయ్యారు ప్రధమ చికిత్స నిమిత్తం విజయనగరం జిల్లా ఎస్. కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

అనంతుని గిరిపై అక్రమ కట్టడాలు తొలగింపు

విశాలాంధ్ర – పద్మనాభం : పద్మనాభంలోని అనంత పద్మనాభ స్వామి గిరిపై పలువురు నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను శనివారం నానాజీ బాబు ఆధ్వర్యంలో తొలగింపు చర్యలు చేపట్టారు. విశాలాంధ్ర దినపత్రికలో వచ్చిన పద్మనాభ స్వామి కొండకు చిల్లులు అనే శీర్షిక తో వచ్చే కథనానికి స్పందించిన ఆయన ఈ తొలగింపు చర్యలు చేపట్టారు. ఆ స్థలాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఇక్కడ పలువురు వ్యక్తులు పిల్లర్లు తో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను ఆయన పరిశీలించారు. దేవస్థానం స్థలాలలో అనధికారికంగా ఇప్పటికే ఇల్లు నిర్మించే వారందరికీ నోటీసులు జారీ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

అందుబాటులోకి కాంపాక్ట్ ఎస్‌యూవీ కియా కొత్త సోనెట్

విశాలాంధ్ర – విశాఖ సిటీ : భారతదేశపు అగ్రగామి ప్రీమియం కార్‌మేకర్ కియా, దాని అత్యంత ప్రీమియం కాంపాక్ట్ ఎస్‌యూవీ – న్యూ సోనెట్‌ను దేశవ్యాప్తంగా రూ. 7.99 లక్షల (ఎక్స్–షోరూమ్) నుండి ప్రారంభమయ్యే ప్రత్యేక ప్రారంభ ధరతో అందుబాటులో తీసుకొచ్చింది. కియా యొక్క రెండవ అత్యధికంగా అమ్ముడైన ఆవిష్కరణ యొక్క ఈ తాజా పునరావృతం 25 భద్రతా లక్షణాలను కలిగి ఉంది, ఇందులో 10 స్వయంప్రతిపత్త ఫీచర్లతో అత్యుత్తమ అదాస్ బలమైన 15 హై–సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. ఈ వాహనం 70కి పైగా కనెక్ట్ చేయబడిన కార్ ఫీచర్‌లను కలిగి ఉంది, ఇందులో 'ఎస్విఎంతో నా కారుని కనుగొనండి', ఇది సోనెట్‌ను అత్యంత సౌకర్యవంతమైన డ్రైవ్‌గా చేయడానికి కారు సమీపంలోని మరియు హింగ్లీష్ ఆదేశాలను సరౌండ్ వీక్షణను అందిస్తుంది. రూ 9.79 లక్షల నుండి ప్రారంభమయ్యే 5 డీజిల్ మాన్యువల్ వేరియంట్‌లతో సహా 19 విభిన్న వేరియంట్‌లతో విభిన్నమైన డ్రైవింగ్ అనుభవాలను న్యూ సోనెట్ అందిస్తుంది. సెగ్మెంట్–బెస్ట్ అదాస్ లెవెల్ 1, 10 అటానమస్ ఫంక్షన్‌లను కలిగి ఉంది, ఇది టాప్–ఆఫ్–లో అందుబాటులో ఉంది. డీజిల్ మరియు పెట్రోల్ ఇంజిన్‌ల కోసం ది–లైన్ వేరియంట్‌లు. పెట్రోల్‌లో జీ టీ లైన్ మరియు ఎక్స్ లైన్ వేరియంట్‌ల ధరలు కియా ఇండియా చీఫ్ సేల్స్ అండ్ బిజినెస్ స్ట్రాటజీ ఆఫీసర్ మిస్టర్. మ్యూంగ్–సిక్ సోహ్న్ వివరించారు.

జికేవీధిలో కొనసాగిన అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర – జీకేవీధి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీకేవీధిలో 33వ రోజు శనివారం అంగన్వాడీలు సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకుండా వారిపై ఎస్మా ప్రయోజనం, సర్క్యులర్ ఇచ్చి భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా వీరి సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి చిత్రపటంను తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యునియాన్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శి అప్పలనర్స, సత్యవతి, గిరిజన సంఘం మండల కార్యదర్శి ముర్ల చంటిబాబు, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

6.30 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన రోడ్లను ప్రారంభించిన డిప్యూటీ సిఎం

విశాలాంధ్ర – వి.మాడుగుల : మండలంలోని పలు గ్రామాలలో 6.30 కోట్ల రూపాయల ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ ఆర్థిక సహకార నిధులతో నిర్మించిన రోడ్లను ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. శంకరం రోడ్డు నుండి లక్ష్మీపురం వరకు 80లక్షల రూపాయల నిధులతో నిర్మించిన తారురోడ్డును, పాడేరు రోడ్డు నుండి బిల్లలపాలెం వరకు 1.20 కోట్ల రూపాయల నిదులతో నిర్మించిన తారురోడ్డును, కూర్మనాధపురం నుండి ద్వారకా నగర్ వరకు 3.40 కోట్ల రూపాయల నిదులతో నిర్మించిన తారురోడ్డును, రామచంద్రపురం నుండి బొడ్డరేవు వరకు 1.10 కోట్ల రూపాయల నిదులతో నిర్మించిన రహదారులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమణమ్మ, ఎంపీపీ పెదబాబు, మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు రాజారాం, సంబంధిత అధికారులు నాయకులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీ పోరాటాలతో స్పందించిన రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర – చోడవరం : సి.పి.ఐ పోరాటం ఫలితంగా ఎట్టికేలకు రెవిన్యూ అధికారులు స్పందించి లక్ష్మీపురం వెళ్లే దారిలో సర్వే నెంబరు 11 లో గవర్నమెంట్ భూమి 60 సెంట్లు ను సర్వే చేసి, రియల్టర్లు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మీడియాతో మాట్లాడుతూ రెవెన్యూ సర్వే నెంబరు 11–2.11–4. లో 60 సెంట్లు భూమి వెలుగులోకి తీసిన రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో సర్వే జరిపించి సర్వే రాళ్లు పాతి ఇకపై లేటౌట్ లో ప్రభుత్వ భూములు గాని కలిపి ఆక్రమించుకింటే, లే ఔట్ వారి పైన క్రిమినల్ చర్యలు చేపడతామని హెచ్చరించినట్లు తెలిపారు. ఇకపై ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వార్ని ఉపేక్షించింది లేదని చోడవరం మండల తహశీల్దార్ తెలిపారన్నారు. మండల సర్వేయర్, విఆర్ఓ గారు మరియు తహసిల్దార్ దగ్గరుండి సర్వే రాళ్లను పాతిపెట్టించారని తెలిపారు. ఈ సందర్భంగా భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ప్రభుత్వ భూములు కాపాడినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, అదే విధంగా చోడవరం మండలంలో ఉన్న ప్రభుత్వ భూములు కాపాడాలని రెవెన్యూ అధికారులను కోరారు.

అమెజాన్ డాట్ ఇన్‌లో గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ ప్రారంభం

విశాలాంధ్ర – విశాఖ సిటీ : శనివారం అమెజాన్ డాట్ ఇన్ లో ప్రారంభమైన గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ జనవరి 18 వరకు అమేజాన్ ఇండియా ప్రకటించింది. ప్రైమ్ మెంబర్‌లకు జనవరి 13వ తేదీ ఉదయం 12:00 నుండి 11:59 వరకు 12 గంటలు ముందుగా యాక్సెస్ లభిస్తుంది. స్మార్ట్‌ఫోన్‌లు, వినియోగదారు ఎలక్ట్రానిక్స్, కిరాణా, ఫ్యాషన్ %e%బ్యూటీ అవసరాలు, హోమ్ %e%కిచెన్, పెద్ద ఉపకరణాలు, వంటి శ్రేణుల్లో కళాకారులు %e%నేత కార్మికులు, మహిళా వ్యాపారవేత్తలు, స్టార్టప్‌లు, బ్రాండ్‌లు మరియుటీవీలు మరియు మరిన్నింటిని స్థానిక పొరుగు దుకాణాలతో సహా విక్రేతలు అందించే మిలియన్ల కొద్దీ ఉత్పత్తుల నుండి కస్టమర్‌లు షాపింగ్ చేయవచ్చు. పండుగ వేడుకల్లో భాగంగా అమెజాన్ డాట్ ఇన్ లో రెడ్మీ నోట్ 13 5%+% యొక్క సహ మద్దతుతో'గ్రేట్ రిపబ్లిక్ డే సేల్'ని ప్రకటించింది. గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ సందర్భంగా, కస్టమర్‌లు రెడ్‌మీ స్మార్ట్‌ఫోన్‌లు, ఇంటెల్ ల్యాప్‌టాప్‌లు, క్యాడ్‌బరీస్, లాక్మే, లోరియల్, ప్యాంపర్స్, డోవ్, వాసెలిన్, గార్నియర్, మేబిలైన్, టీసీఎల్ %e% శామ్ సంగ్నుండి టెలివిజన్‌లు, పెద్ద ఉపకరణాలు వంటి బ్రాండ్‌ల నుండి ఎల్జీ నుండి పెద్ద ఉపకరణాలు నుండి గొప్ప విలువైన ఆఫర్‌ల కోసం ఎదురుచూడవచ్చు.

తుఫాను పంట నష్టం తక్షణం విడుదల చేయాలి : అప్పలరాజు

విశాలాంధ్ర – యస్.రాయవరం : రెండు నెలల క్రితం తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు తక్షణము విడుదల చేయాలని సిపిఎం జిల్లా నాయకులు ఎం. అప్పలరాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసిల్దార్ విజయ్ కుమార్ కు రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తుఫాన్ వల్ల వరి తమలపాకు తదితరు పంటలు తీవ్రంగా నష్టపోయారని గతంలో అధికారులు సకాలంలో నష్టపరిహారం అందుతాదని చెప్పడం జరిగిందన్నారు. రైతులు ఎంతో ఆశగా రెండు నెలలుగా ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం విడుదల చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనిపై దృష్టి సారించి నష్టపరిహారం విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పాలసోసైటీ అధ్యక్షుడు కర్రి బాబురావు, మాజీ అధ్యక్షుడు శ్రీ పాదల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు 'చారిటీ బాక్స్' సాయం

విశాలాంధ్ర విశాఖ సిటీ : సంక్రాంతిని పురస్కరించుకొని 'చారిటీ బాక్స్' ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నిరుపేదలకు నిత్యా వసరాలు అంద జేశారు. విశాఖపట్నం, తుని, శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట, బాపట్ల జిల్లాలోని మార్టూరులో ఈ వితరణ చేపట్టారు. విశాఖపట్నం సిటీలో ప్రధానంగా పాత పోస్టాఫీసు దగ్గర నివాసం ఉంటున్న పేదలకు, ఎంవీపీ కాలనీ, పెదవాల్తేరు, తాటిచెట్లపాలెం, శివాజీపాలెం తదితర ప్రాంతాలలో ఎంపిక చేసిన నిరాశ్రయులకు నిత్యావసరాలు అందజేశారు. ఒక్కో కిట్లో 15 రకాల వస్తువులు, 15 కేజీల బరువు గల సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చారిటీ బాక్సు ప్రతినిధులు చెక్కా రమాదేవి, దౌలూరు శంకరరావు, తాడికొండ కరుణాకర్ మాట్లాడుతూ తెలుగు లోగిళ్లలో సంక్రాంతి పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎంతో ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. పేద, ధనిక తేడా లేకుండా పండుగ మూడు రోజులు అందరూ హ్యాపీగా గడుపుతారని చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని అత్యంత దయనీయంగా జీవనం గడుపుతున్న కుటుంబాలను ఎంపిక చేసి ఈ నిత్యావసరాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో లక్కోజు నూకరాజు, కే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర – యస్. రాయవరం : మండలంలోని రేవుపోలవరం,కొత్త రేవుపోలవరం గ్రామాల్లో 80 మంది వృద్ధులకు ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు బంగారు చిట్టి మాట్లాడుతూ... నెల రోజులుగా చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వలన వృద్ధులు నానా ఇబ్బందులు పడు తున్నారని, వృద్ధులకు, నిరాశ్రయులకు చలి తీవ్రత నేపథ్యంలో దుప్పట్లు పంపిణీ చేశామని అన్నారు. ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బంగారు చిట్టిని గ్రామస్తులు అభి.నందించారు.ఈ కార్యక్రమంలో రేవుపోలవరం ఉప సర్పంచ్ చోడిపల్లి గోవింద్, గనగళ్ళ రాజేష్, చోడిపల్లి గంగరాజు, ఎరిపల్లి ముసిలి, ధోని వెంకన్న,జామి అప్పలరాజు, మధు, సూరి,శంకర్ పాల్గొన్నారు.

పండగకు కనికరించని కాంట్రాక్టర్...

విశాలాంధ్ర – దేవీపట్నం : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సత్యసాయి త్రాగునీటి పథకంలో సిపిడబ్ల్యూఎస్ స్కీమ్ లో ఐదు నెలల బట్టి జీతాలు లేక కార్మికులు అవస్థలు పడుతున్నారు పండగ కి జీతాలు ఇస్తానని కాంట్రాక్టర్ తాళ్లూరి సత్యనారాయణ కాంట్రాక్టర్ పండక్కి జీతాలు వేస్తానని చెప్పి కార్మికులకు జీతాలు వేయకుండా మోసగించారని వాపోయారు. వదిలి వెళ్లిపోయిన విబి శ్రీనివాస రావు కాంట్రాక్టర్ కూడా ఐదు నెలల జీతాలు అవి కూడా ఇవ్వడం మానేశారు. ఎప్పటినుంచో ఇస్తున్న చెల్లిస్తున్న పీఎఫ్ ఈఎస్ఐ కూడా చెల్లించడం మానేశారని 14 కోట్ల ప్రాజెక్ట్ ని మొక్కలుగా చేసి ఆరు నెలలకి మూడు నెలలకి విడివిడిగా లోపాయికరా టెండర్లు తో సెట్ వేయించి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని నాసిరకం మెటీరియల్ తో గవర్నమెంట్ నుంచి వచ్చే నిధులను కాజేస్తున్నారని ఇదే విధానం కొనసాగితే రానున్న కాలంలో ప్రాజెక్టు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉందని కార్మికులు వాపోయారు. దీనిపై గత్యంతరం లేని పరిస్థితిలో విధులను బహిష్కరించి పండగకి ప్రజలు ఇబ్బంది పడకూడదని ఆలోచనతో పండుగ తర్వాత 17 తారీకు నుండి సమ్మెకు వెళ్లుటకు కార్మికులందరూ తీర్మానించారని తెలియపరిచారు. ప్రెసిడెంట్ పాటి శేష రావు కట్టమూరు వీరబాబు కొట్టు తాతాజీ పాలడి శ్రీను, జి రామకృష్ణ ఒంబోలు బాబి ముళ్ళపూడి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు .

నేడే భోగ భాగ్యాల భోగి

విశాలాంధ్ర – చింతపల్లి : తెలుగు లోగిళ్ళలో భోగభాగ్యాల భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాల శోభ సంతరించుకుంది. ప్రతి ఇంట భోగభాగ్యాల భోగితో ప్రారంభమయ్యే పెద్ద పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని తాజంగి సర్పంచ్ వంతల మహేశ్వరి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ తెలుగులో ప్రతి ఏట జనవరి నెలలో మూడు రోజులపాటు పెద్ద పండుగ పేరిట నిర్వహించుకునే భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలను ప్రజలంతా కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులతో ఆనందోత్సాహాల మధ్య సంతోషభరిత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆమె సంక్రాంతి శుభాకాంక్షలు తెలియపరిచారు.